



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 26 జూలై 2025 పేజీలు 13


### ఈ యేడు కూడా బురదమయం అయ్యే

# మట్టిరోడ్లే మాకు దిక్కు..!

- మాడ్గుల మండలంలోని వివిధ తాండాలకు గత ప్రభుత్వం రూ.9.16కోట్ల ఎస్ఎస్‌డిఎఫ్ నిధులతో బిటి రోడ్లు మంజూరు
- 2023 జూలై 9న గిరిజన తాండాల బిటి రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన అప్పటి ఎమ్మెల్యే
- రెండేళ్ళు గడిచినా నేటికి బిటి నిర్మాణం చేపట్టక వర్షాలకు బురదమయంగా మారుతున్న మట్టిరోడ్లు
- ఈ యేడు కూడ మాకు బురదమయంగా మారిన మట్టిరోడ్లతోనేనా మా ప్రయాణమంటున్న తాండల ప్రజలు



దుబ్బతాండ వద్ద పట్టించుకునేవారు లేక కూలిపడ్డ బిటిరోడ్లు నిర్మాణ శిలాఫలకం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 25): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామపంచాయతిల పరిధిలోని గిరిజన తాండాలకు ఉన్న మట్టి రోడ్లను బిటిగా మార్చేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులు 9కోట్ల 16లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా 2023 జూలై 9న అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆయా బిటిరోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

2 లో



బురదమయంగా ఆర్కపల్లి నుండి మక్తతాండ మట్టిరోడ్డు

## కిరాణా దుకాణాలా... దవాఖానాలా...

- శంకర్పల్లిలో గల్లీకో దవాఖానా ఆర్ఎంపీల హవా
- డబ్బే ధ్యేయంగా ఆర్ఎంపీల పనితీరు
- అర్హతలు లేకున్నా వైద్యం చేస్తూ పేద ప్రజలను లూటీ చేస్తున్న వైనం
- సర్టిఫికెట్ ఒకరిది వైద్యం చేసేది మరొకరు
- పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- గుర్తింపు లేని యూనివర్సిటీల నుండి సర్టిఫికెట్లు తీసుకొని వైద్యుడి అవతారం
- వైద్యాధికారుల అండదండలతోనే నకిలీ డాక్టర్ల హవా



2 లో

## మేడ్చల్ జిల్లాలో భారీ ఎండు గంజాయి పట్టివేత

- దమ్మాయిగూడ, సాయి నగర్‌లో రెండు చోట్ల దాడులు
- ఇద్దరు అరెస్టు, 6.65 కిలోల గంజాయి స్వాధీనం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్కేసర్ రూరల్ మేజర్ న్యూస్ (జూలై 25):** మల్కాజిగిరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె. నవీన్ కుమార్ సూచనల మేరకు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. ముకుంద్ రెడ్డి పర్యవేక్షణలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 6.65 కిలోల ఎండు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మిగతా 3లో

భారీ వర్షాల నేపథ్యంలో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఆపత్కర పరిస్థితుల్లో 040-23237416నెంబర్ కు కాల్ చేయండి
- జిల్లా ప్రజలకు కలెక్టర్ నారాయణ రెడ్డి సూచన
- కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 25) : రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మరో 48 గంటల పాటు ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపిన సమాచారం మేరకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2లో

## "షార్ట్ ఫిల్మ్ పోటీకి ఆహ్వానం"

- విజేతలకు రూ.2 లక్షల బహుమతి
- మానవ హక్కుల అంశాలపై శృజనాత్మకతకు ప్రోత్సాహం
- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 25):మానవ హక్కుల పరిరక్షణకు శృజనాత్మక దృక్పథాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా లఘు చిత్రాల పోటీలను నిర్వహించనున్నట్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శుక్రవారం తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, న్యూఢిల్లీ సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహించనున్నారు.చిత్రాల నిడివి కనీసం 3 నిమిషాలు, గరిష్ఠంగా 10 నిమిషాలు ఉండాలి. మానవ హక్కులపై సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అంశాలను ఆధారంగా తీసుకుని లఘు చిత్రాలు రూపొందించాలి. మిగతా 3లో

పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేందుకు

## విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ చాలా కీలకం...

- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్



పరిగి. మేజర్ న్యూస్ (జూలై 25). పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేందుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ చాలా కీలకమని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్ అన్నారు. మిగతా 3లో

# ఈ యేడు కూడా బురదమయం అయ్యే మట్టిరోడ్లే మాకు దిక్కు..!



రోడ్డుపై వర్షపునీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారిన పడమటిరోడ్డు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 25): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామపంచాయతిల పరిధిలోని గిరిజన తాండాలకు ఉన్న మట్టిరోడ్లను బిటిగా మార్చేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులు 9కోట్ల 16లక్షల రూపాయల నిధులు మంజూరుచేయగా 2023 జూలై 9న అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆయా బిటిరోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. బిటిరోడ్ల నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో తమ ఇబ్బందులు తొలగిపోతాయని సంబరపడ్డ గిరిజనుల ఆనందం శిలాఫలకాలు ఏర్పాటుచేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అధికారుల ఉదాసీనత, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా నేటికి కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం మినహా ఒక్కరోడ్డు కూడ బిటిగా మారలేదు. ఈ బిటిరోడ్ల నిర్మాణానికి అవసరమైన కంకరను నర్సంపల్లి చౌరాస్తాలోని గుట్టవద్ద నిల్వ వుంచిన కాంట్రాక్టర్ ఆ తర్వాత ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. దీంతో తీవ్ర నిరాశకు గురైన గిరిజనం ఈ వర్షాకాలంలో కూడ బురదమయంగా మారే మట్టిరోడ్లతోనే మా ప్రయాణమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండలం జర్పులతాండ, కూభ్యతాండ, పల్గుతాండ, నర్సంపల్లి, ఇర్విన్, కలకొండ గ్రామపంచాయతిల పరిధిలోని వివిధ గిరిజన తాండాల మట్టిరోడ్లను బిటిగా మార్చేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 మార్చి31న గిరిజన సంక్షేమశాఖ ద్వారా జిఓ నెంబర్ 150తో 9కోట్ల 16లక్షల రూపాయల నిధులను మంజూరుచేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. దీంతో 2023 మార్చి9న అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆయా బిటిరోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసి రెండేళ్ళు పూర్తయింది. ఈ సందర్భంగా పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటి తాండ నుండి పిడబ్లుడి రోడ్డు వరకు బిటిరోడ్డుకు కోటి 62లక్షల రూపాయలతో, అదే విధంగా కూభ్యతాండ నుండి చెట్లగుట్టతాండ వరకు 90లక్షల రూపాయలతో చేపట్టే బిటిరోడ్ల నిర్మాణాలతో పాటు నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని జాల్వంపుతాండ మీదుగా చౌటకుంటతాండ వరకు కోటి 80లక్షల రూపాయలతో నిర్మించే బిటిరోడ్డుకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని మక్తతాండ నుండి జర్పులతాండ వరకు 90లక్షల రూపాయలతో, జర్పులతాండ నుండి పిఆర్ రోడ్డు వరకు కోటి 80లక్షల రూపాయలతో చేపట్టే బిటిరోడ్డు నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా ఇర్విన్ నుండి గాంగ్యనగర్‌తాండ వరకు 2కోట్ల 34లక్షల రూపాయలతో, కలకొండ నుండి గోప్యతాండ వరకు కోటి 20లక్షల రూపాయలతో, కలకొండ నుండి శెనిగెలగుట్టతాండ వరకు ఒక కోటి 98లక్షల రూపాయల ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులతో బిటిరోడ్లు నిర్మించేందుకు గత ప్రభుత్వ హాయంలో శంఖుస్థాపన చేశారు. కాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు రెండేళ్ళు కావస్తున్నా నేటికి గిరిజన తాండాల బిటిరోడ్ల నిర్మాణంపై దృష్టి సారించకపోవడంతో మండలంలోని వివిధ తాండాల విద్యార్థులు, రైతులు, మహిళలు మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని తాండాల బిటిరోడ్లకు సంబంధించి మట్టిరోడ్లను చదునుచేసి వదిలేసిన కాంట్రాక్టర్, నర్సంపల్లి చౌరాస్తాలో పెద్ద ఎత్తున కంకరను నిల్వ చేయగా చౌటకుంటతాండ సమీపంలోని వాగుపై కల్వర్టు నిర్మాణాన్ని సైతం ఆదరబాదరగా పూర్తిచేసి వదిలేశారు. ఇదిలా వుండగా గత రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గిరిజన తాండాల మట్టిరోడ్లు పూర్తిగా బురదమయంగా మారి వాహనాలు మొదలు కాలినడకకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వివిధ తాండాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వహాయంలో మంజూరై అసంపూర్తిగా వదిలేసిన బిటిరోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేసి తమ ఇబ్బందులు తీర్చేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకచొరవచూపాలని మండలంలోని గిరిజనతాండాల ప్రజలు కోరుతున్నారు. కాగా బిటిరోడ్ల అసంపూర్తి పనుల విషయమై మాడ్గుల పిఆర్ ఏఈ కృష్ణయ్యను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా మేజర్ పనులు డివిజనల్ ఇంజనీర్ చూస్తున్నారని, ఆయనను వివరణ అడుగాలని బదులిచ్చారు. దీంతో పి.ఆర్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా సంప్రదించగా కాంట్రాక్టర్లకు బిల్లుల విడుదల జాప్యం మూలంగా బిటిరోడ్ల నిర్మాణం ఆలస్యమైందని, మండలంలో అసంపూర్తిగా వదిలేసిన బిటిరోడ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి తొందరలోనే పూర్తిచేయిస్తామని బదులిచ్చారు.

### బిటి రోడ్లను అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి



**జర్పుల జైపాల్‌నాయక్, మాజీ ఎంపిపి, మాడ్గుల**

మాడ్గుల మండలంలోని గిరిజన తాండాలకు గిరిజన సంక్షేమశాఖ ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 9కోట్ల 16లక్షల రూపాయల నిధులు మంజూరుచేయగా ఇట్టి బిటిరోడ్ల నిర్మాణ పనులను రెండేండ్ల కాలంగా అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బ్లాక్ లిస్టులో చేర్చి వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించాలి. వర్షాకాలంలో బురదమయంగా మారిన మట్టిరోడ్లలో తాండల నుండి పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు, పొలాలకు వెళ్ళే రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తాండాలకు మంజూరైన బిటిరోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయించాలి.

### బిటి రోడ్ల అసంపూర్తి పనులను ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించాం

**జఠావత్ లాలునాయక్, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు, మాడ్గుల**



మాడ్గుల మండలంలోని అన్ని గిరిజన తాండాల మట్టిరోడ్లను బిటిగా మార్చడంలో కాంట్రాక్టర్ల ఉదాసీనతపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించడం జరిగింది. గతయేడాది కిందట వివిధ తాండాల బిటి రోడ్ల అసంపూర్తి పనులతో పాటు ఆర్కపల్లి ముత్యాలమ్మ గుడి నుండి పడమటితాండ వరకు నిర్మించే బిటిరోడ్డుకు సంబంధించి మట్టిచదును చేసి వదిలేసిన కాంట్రాక్టర్ ఉదాసీనతను మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యేకు విన్నపించడం జరిగింది. ప్రభుత్వం ద్వారా మండలంలోని అన్ని తాండాల బిటిరోడ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు కృషిచేస్తున్నాం.

# కిరాణా దుకాణాలా.... దవాఖానాలా....

శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 25)శంకర్పల్లిలో కిరాణా దుకాణాల మాదిరిగా ఆర్ఎంపి వైద్యులు గల్లీకో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నారు. తమకు అర్హతలు లేకున్నా తమ అర్హతను మించి అక్రమ డబ్బు సంపాదించే విధంగా పేద ప్రజలను మోసం చేస్తూ వైద్యం చేస్తున్నారు. ఎలాంటి అర్హత లేకున్నా డాక్టర్లుగా చలామణి అవుతూ మెడికల్ దందాకు పాల్పడుతున్నారు. వారికి ఎలాంటి లైసెన్సులో లేకున్నా ఆసుపత్రులు మరియు క్లినిక్స్ పేరుతో పేద ప్రజల దగ్గర దోచిన కాడికి దండుకుంటున్నారు. శంకరపల్లి పట్టణ కేంద్రంలోని కొందరు ఆర్ఎంపీ, పిఎంపి, బిఎఎంఎస్ లు చిన్న సెటర్లలో ఆసుపత్రులు కొనసాగిస్తూ వాటిలో ఎంబిబిఎస్ డాక్టర్లల వైద్యం చేస్తూ తమ ఇష్టానుసారం డబ్బులు దోచుకుంటున్నారు. వారి ఆసుపత్రిలోనే మెడికల్ షాపులు ఓపెన్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. స్కానింగ్లు అవసరం లేకున్నా కమిషన్ల కోసం చిన్న చికిత్సకు కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్ని పెద్ద ఆసుపత్రులు ఇచ్చే కమిషన్ల కోసం వైద్యం కోసం వచ్చే రోగులను వారికి ఎక్కువ కమిషన్లు ఇచ్చే ఆసుపత్రులకు పంపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోగులకు అవసరం లేకున్న సెలైన్లు పెట్టి, వాటిలో అవసరం లేని ఇంజక్షన్లు ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడి ఆర్ఎంపీ డాక్టర్లు ఇంత పెద్ద ఎత్తున మోసాలు చేస్తున్న వైద్యాధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో కూడా మోకిలా, పొద్దుటూరు, ఎలివర్తి, టంగుటూరు, చెందిప్ప, మహాలింగాపురం, పరవేద, కొండకల్, జన్వాడ గ్రామాలలో కూడా ఆర్.ఎం.పి డాక్టర్లు తమ ఇష్టానుసారం పేద ప్రజలను మోసం చేస్తూ ఎంబిబిఎస్ వైద్యం చేస్తున్నారు. శంకర్పల్లిలో గల్లికొక డాక్టర్ దుకాణంలో మాదిరిగా ఆసుపత్రులు తెరుస్తుంటే వైద్యాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో కొన్ని పత్రికలలో ఆర్ఎంపీ డాక్టర్ల నిర్వాహకంపై వార్తలు వచ్చిన, అప్పటి వైద్యాధికారులు రెండు రోజులు హడావిడి చేసి, అందిన కాడికి వారి వద్ద డబ్బులు తీసుకొని చేతులు దులుపుకున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. శంకర్ పల్లి లోని కొన్ని పెద్ద ఆసుపత్రిలో కూడా నిబంధనలకు విరుద్ధంగా గర్భిణీలకు అబార్షన్లు చేస్తూ లక్షల్లో దండుకుంటున్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ యాక్టు 2019 ప్రకారం కేవలం ఎంబిబిఎస్ చదువుకున్న వైద్యులే ఆసుపత్రులు నిర్వహించాలని, వీటికి విరుద్ధంగా డబ్బులు సంపాదించే ధ్యేయంగా క్లినిక్స్, మరియు నర్సింగ్ హోమ్లు పేరుతో ఆసుపత్రిలో కొనసాగిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, వారి ఆస్పత్రులు మూసివేసే విధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**డిఎంహెచ్వో వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో నాగేందర్ బాబు**

ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైనా సరే ఆస్పత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రంగారెడ్డి డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్రబాబు అన్నారు. ఆర్.ఎం.పి, పిఎంపి లు కేవలం రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, దానికి విరుద్ధంగా ఎలాంటి చికిత్సలు చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి...** ఎక్కడైనా వరదలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయ, సహకారాలు అందించడానికి కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో, బాధితులు సహాయం కోసం ఈ టోల్ ఫ్రీ నంబర్ : 040-23237416 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఫోన్ చేసిన వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని ఆయన అన్నారు.

# అన్నదాతకు అధికారుల జాగ్రత్తలు

## - భారీ వర్షాల నేపథ్యంలో పంటలను కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ సూచన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 25) :జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలు, వాటి పరిస్థితులను బట్టి జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా రైతాంగానికి కీలక సూచనలు చేసింది. వర్షాల నేపథ్యంలో పంటలను కాపాడుకోవాలని తెలిపింది. ప్రధానంగా వరి, ప్రతి, మొక్కజొన్న, కంది పంటల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఒక ప్రకటనలో తెలియజేసారు.గడచిన మూడు రోజులలో జిల్లాలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి, అంతేకాకుండా చాలా చోట్ల తేలికపాటి నుంచి ఒక మోసారు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 36 డిగ్రీల సెల్సియస్, రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయుటకు తగిన విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వర్షాలు కురిసే అవకాశాలున్నందున పంట పొలాల్లో పురుగుల మందులు, కలుపు మందులు పిచికారి, పై పోటు ఎరువులను అందించడం, పంట విత్తుకోవడం వంటి పనులను తాత్కాలికంగా వాయిదా వేయాలని పేర్కొన్నారు. నీటి ముంపుకు గురి అయిన నారుమడులు, వరి పొలాల నుండి మురుగు నీటిని వెంటనే తీసివేయాలని, వర్షాలు తగ్గిన తరువాత ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తు పద్ధతిలో సిఫార్సు చేసిన కలుపు యాజమాన్య పద్ధతులను ఉపయోగించుకొని స్వల్పకాలిక వరి రకాలను విత్తుకోవాలని తెలిపింది.

ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రతి పంటలో వడలు, తెగులు ఆశించుటకు అనుకూలము వర్షాలు ఆగిన తర్వాత వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్లను తడిచే విదంగా మూడు గ్రాముల కాపరావు క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల చుట్టూ పోయాలి.

అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కే 13:0:1 లేదా 10 గ్రాముల యూరియా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటపై పిచికారి చేయాలన్నారు.

మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి. అధిక వర్షాల వలన నేలలో భాస్వరము లోపం ఏర్పడి మొక్కలన్నీ ఊదా రంగులోనికి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తరువాత 19: 19 :19 లేదా 20 గ్రాముల డీఏపీ మందును లీటర్ నీటికి కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి.కందిలో నీటి ముంపుకు గురైన పంట ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. కావున వెంటనే నీటిని బయటకు తీసివేయాలని వ్యవసాయ అధికారులు తెలిపారు.జిల్లాలో రైతు సోదరులందరూ పైవిధంగా తగు జాగ్రత్తలు తీసుకొని అధిక వర్షాల బారి నుండి పంటలను కాపాడుకోవాలని

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరారు.

# మేడ్చల్ జిల్లాలో భారీ ఎండు గంజాయి పట్టివేత

మొదటిపేజీ తరువాయి...

గంజాయి అక్రమ విక్రయాల్లో ఉన్న ఇద్దరిని అరెస్టు చేసి, కోర్టుకు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.జూలై 24న ఉదయం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, దమ్మాయిగూడ పాత గ్రామంలో నివాసముంటున్న మహ్మద్ నవాజ్ ఖాన్ వద్ద గంజాయి నిల్వ ఉందని గుర్తించారు. అదే రోజున సాయంత్రం 5:30 గంటలకు ఇంటి నం. 1-76 వద్ద తనిఖీ నిర్వహించారు. వంటగదిలో నల్ల కవర్‌లో 230 గ్రాముల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు నవాజ్‌ఖాన్ ఈ గంజాయిని తన స్నేహితుడు షేక్ మహబూబ్ ఆలం వద్ద నుండి కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ ప్యాకెట్లను ఒక్కొక్కటి రూ. 500కి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.తర్వాత సాయి నగర్ కాలనీ, దమ్మాయిగూడలోని ఇంటి నం. 1-1-32/7, ప్లాట్ నం. 699 వద్ద షేక్ మహబూబ్ ఆలం నివాసంలో నిర్వహించిన సోదాలో నీలం-పసుపు బ్యాగులో మూడు బ్రౌన్ టేప్ కట్టలు లభించాయి. వాటిలో మొత్తం 6.42 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు తేలింది. తూకం ప్రకారం వాటిని ఎం2, ఎం3, ఎం4గా క్రమబద్ధీకరించారు. నిందితుడు మహబూబ్ ఆలం ఈ గంజాయిని కాంపెల్లి తిరుపతి అనే వ్యక్తి నుండి అన్నవరం వద్ద కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. అతని చెప్పిన మేరకు, తాను చెర్లపల్లి జైలులో ఉన్న సమయంలో తిరుపతితో పరిచయం ఏర్పడి, వ్యాపారం ప్రారంభించినట్లు తెలిపాడు.ఈ కేసులో మొత్తం స్వాధీనం చేసిన ఎండు గంజాయి బరువు 6.65 కిలోలు కాగా, కేసును ఎన్డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(సి) ఆర్డబ్ల్యూ 20(బి)(%అఅ%)(బి) కింద నమోదు చేసి, కేసు నంబరు: 122/2025, తేది: 24.07.2025గా నమోదు చేశారు. కేసు పత్రాలతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయి, మొబైల్ ఫోన్లు, వీడియో రికార్డింగ్ పెన్ డ్రైవ్ సహా అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పించారు.

**అరెస్టయిన నిందితులు:**

ఎ1) మహ్మద్ నవాజ్ ఖాన్ తండ్రి మహ్మద్ బాబుఖాన్ (34),
శాశ్వత చిరునామా: ఇ. నం. 1-132/368, సాయిబాబా నగర్, కాప్రా, మేడ్చల్
ప్రస్తుత చిరునామా: ఇ.నం. 1-76, పాత గ్రామం, దమ్మాయిగూడ

ఎ2) షేక్ మహబూబ్ ఆలం తండ్రి షేక్ మొహమ్మద్ ఆరిఫ్ (20),
శాశ్వత చిరునామా: ఇ.నం. 11-160/49, BJR నగర్, మల్కాజ్‌గిరి
ప్రస్తుత చిరునామా: ఇ.నం. 1-1-32/7, ప్లాట్ నం. 699, సాయి నగర్ కాలనీ, దమ్మాయిగూడ

**పరారీలో ఉన్న నిందితుడు:**

ఎ3) కాంపెల్లి తిరుపతి S/o హనుమంతు (27),నివాసం ఉంటున్న ఇ.నం. 10-5-167/2, గ్రౌండ్ ఫ్లోర్, జైప్రకాశ్ నగర్, అడ్డగుట్ట, హైదరాబాద్

స్వాధీనం చేసిన వస్తువులు
1. మొత్తం 6.65 కిలోల ఎండు గంజాయి,
2. రెండు మొబైల్ ఫోన్లుబీ

ఈ దాడిలో ఘట్‌కేసర్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్టేషన్ హౌస్ అధికారి జె. రవి, ఇన్‌స్పెక్టర్ ఎం. సంగీత,ఎస్సై వి. నందిని,మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేందుకు

# విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ చాలా కీలకం...

మొదటిపేజీ తరువాయి...



గార్డ్ సెల్యూట్ స్వీకరిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా, ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ లోపల రికార్డులను తనిఖీ చేసి, అక్కడి పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ...పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో, నిబద్ధతతో తమ విధులను నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేందుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ చాలా కీలకమని ఆయన ఉద్ఘాటించారు. విలేజ్ పోలీస్ అధికారిగా ఉన్న పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామం యొక్క అన్ని వివరాలను తెలుసుకుని, ప్రజలతో స్నేహపూర్వక వాతావరణా న్ని పెంపొందించుకో వాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో విలేజ్ పోలీస్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, గ్రామస్తుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న సంఘటనలను కూడా తక్కువ అంచనా వేయకుండా, వాటిపై నిఘా ఉంచాలని సూచించారు. యువతను తప్పుదోవ పట్టించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. మహిళలు, పిల్లల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారిపై జరిగే నేరాలను అరికట్టడంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. దొంగతనాల కేసుల పట్ల ప్రత్యేక చొరవ చూపి, వాటిని త్వరగా ఛేదించడానికి కృషి చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న గంజాయి రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి, నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలలో సీసీటీవీ ఆవశ్యకతపై అవగాహన పెంచి, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీసీటీవీలను ఏర్పాటు చేయించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించడంలోనూ, వాటిపై తక్షణమే స్పందించడంలోనూ పోలీసులు చురుకుగా ఉండాలని సూచించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని నేరాలను ఛేదించడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పరిగి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్, పరిగి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎస్సై మోహన్ కృష్ణ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బుయ్యని



తాండూరు ,మేజర్ న్యూస్ (జూలై 25): తాండూరు పట్టణంలోని మహబూబ్ నగర్ రూట్ ఉన్న ప్రధాన బ్రిడ్జి పై రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికి అప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తరచుగా ఈ బ్రిడ్జి పై ట్రాఫిక్ జామ్ కావడం, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగడం, ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం కావడం తెలిసిందే. ఈ నేపత్యంలో ఎమ్మెల్యే బుయ్యని శుక్రవారం నాడు పై ఓవర్ బ్రిడ్జి తో పాటు, బ్రిడ్జి క్రింది ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను, పలువురు ప్రజాప్రతినిధులు. నేతలు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవాలి అని, వెంటనే బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు గత నాలుగు రోజులుగా ఏడాతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా చిలుక వాగు వరద ప్రవాహం పెరగడంతో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చిలుక వాగు పనులు పూర్తి ఐతే అన్నీ సమస్య లు పరిష్కారం అవు తాయి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కార్యక్రమం లో తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి. నేతలు అభిట్ లాల, ప్రభాకర్ గౌడ్, తో పాటు వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# “షార్ట్ ఫిల్మ్స్ పోటీకి ఆహ్వానం”

మొదటిపేజీ తరువాయి...

బాల కార్మికులు, మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్నవారు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, విద్య, పర్యావరణ హక్కు, పోషకాహార భద్రత వంటి అంశాలను చూపించవచ్చు.ఎంట్రీలను గూగుల్ డ్రైవ్ లింక్‌గా nhreshort-film@gmail.com కు ఆగస్టు 31లోపు పంపాలి. పూర్తి పేరు, చిరునామా, టెలిఫోన్, మొబైల్ నంబర్, ఆధార్/ఓటర్ ఐడీ/పాన్/డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు పత్రం, అండర్‌టేకింగ్ ఫారం స్కాన్ కాపీతో జత చేయాలి. ఎంట్రీ ఫీజు లేదు. వయస్సు పరిమితి లేదు. భారతీయ పౌరులందరికీ అవకాశం ఉంది. లఘు చిత్రాలు ఇంగ్లీష్ లేదా భారతీయ భాషలలో ఉండొచ్చు.మొత్తం బహుమతి రూ.4.5 లక్షలు (1వ బహుమతి రూ.2 లక్షలు ఎ 2వ బహుమతి రూ.లక్ష 50 వేలు ఎ 3వ బహుమతి రూ.లక్ష రూపాయలు)గెలుపొందిన వారికి నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేస్తారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మండల. బి ఆర్. ఎస్ సీనియర్ నాయకులు పీజీ మల్లయ్య



మోమిన్ పే ట్ ,మేజర్ న్యూస్( జూలై 25): ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల. బి ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పీజీ మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల దృశ్య ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తమై ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు వెళ్లాలని సూచించారు.అద్భుతంగా ప్రవహిస్తున్న వాగులో కాలువలు చెరువుల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు.చెట్ల కింద పాడైన భవనాల క్రింద శిధిలా వస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని అన్నారు.విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని వెల్లడించారు.వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన అధికారులు



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 25 ): కొడంగల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఎంపీడీవో ఉషశ్రీ ఇతర అధికారులతో కలిసి తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గది, స్టోర్ రూమ్, వంట సామాగ్రి, కూరగాయలు, బియ్యం తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు అందించే భోజనంలో నాణ్యత పాటిస్తూ వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

# దోమ పాఠశాలలో హరితహారం



దోమ, మేజర్ న్యూస్ (జూలై 25): దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సమాజ హితానికి మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమని పిల్లలకు చిన్నప్పటి నుంచి మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాకే నాంపే ఏక్ పేడ్ అనే నినాదం ఇచ్చారని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల లోపల క్రమశిక్షణ, పర్యావరణంపై అవగాహన ఏర్పడుతుందని తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు, సుమారుగా 100 మొక్కలు నాటామనీ వీటిలో నీడ నిచ్చే మొక్కలు పండ్లమొక్కలు నాటమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు సాగుచట్టాలపై అవగాహన పెంచుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 25) : రైతులు సాగుచట్టాలపై అవగాహన పెంచుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని రైతు వేధికలో రైతు సాగు యాత్ర కార్యక్రమంలో భాగంగా లీఫ్ సంస్థ భూమి సునీల్, భూదాన్ మాజీ చైర్మెన్ రాజేందర్‌రెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు చట్టాలను రైతులు తెలుసుకోవాలన్నారు.రైతుల కోసం ప్రవేశపెట్టిన చట్టాలను పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ రాములు, తహసీల్దార్ కృష్ణయ్య, ఏడీఏ సురేష్‌బాబు, ఏవో శంకర్‌లాల్, ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# నేదునూరు గ్రామ పంచాయతీని ఫ్యూచర్ సిటీలో కలపాలి

- మాన్యగూడను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి
- నేదునూరు నుండి మక్త మాదారం వరకు బీటీ రోడ్డు విస్తరించాలి
- మహేశ్వరం ఇంచార్జీ కెఎల్‌ఆర్‌కు వినతిపత్రం అందించిన వైస్ఎంపీపీ శమంత ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 25): కందుకూరు మండలంలోని నేదునూరు గ్రామ పంచాయతీని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఫ్యూచర్ సిటీలో కలపాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మాజీ వైస్ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేదునూరు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. శుక్రవారం కెఎల్‌ఆర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు.

★మాన్యగూడను ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలి : నేదునూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం మాన్యగూడను ప్రత్యేక గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని కెఎల్‌ఆర్‌ను గ్రామస్తులు కోరారు.

★బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి: నేదునూరు గ్రామ హనుమాన్ దేవాలయం నుండి మురళీనగర్ వరకు 6 కిలో మీటర్ల మేర నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణం, నేదునూరు నుండి మక్తమాధారం వరకు బీటీ విస్తరణకు నిధులు కేటాయించాలని కోరారు. దీనితో కేఎల్‌ఆర్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనుల విషయాన్ని పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. .కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, గ్రామ అధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు సోలిపేట అమరేందర్‌రెడ్డి, బాలయ్య, వరికుప్పల బాబు,నీరటి నాగరాజు, గడిగె రాములు, నాయకులు ఎర్ర నర్సింహా, శంకర్, మాల్దేవి శ్రీశైలం, వి.రవి, యూత్ అధ్యక్షులు శివశంకర్, రమేష్, కృష్ణ, సోశయ్య, మహేష్, పాండు, వెంకటయ్య, రాములు, శ్రీరాములు, లక్ష్మయ్య, ఏ.శంకర్, బాలకృష్ణ,వంశీ, రాజు,కె.జంగిలీ, భిక్షపతి, అడివయ్యచెన్నయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు పెట్టిన బిజెపిదే విజయం

- పట్టణం, గ్రామాల్లో కూడా గెలిచేదే బిజెపి ధీమా...
- ఏ ఆర్ ఆర్ రిసార్ట్‌ను ప్రారంభించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు







బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 25): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలుచుకుంటామని, పట్టణ గ్రామాలలో కూడ బిజెపి పార్టీ విజయ్ కేతనం ఎగరేస్తుందని తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పలు పర్యటనలో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు కు జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తోపాటు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాములు తో కలిసి ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి నాదర్గుల్ కార్యాలయం నందు విలేకరులతో ఎన్. రామచంద్రరావు మాట్లాడారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామీణ ప్రాంతాలకు మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లిస్తూ వాటిని తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని, బిజెపి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇప్పటినుంచే పని చేస్తూ భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తేవాలని రామచంద్రరావు పిలుపునిచ్చారు. పట్టణా, గ్రామాల్లో కూడ ప్రజలు బిజెపి వైపే ఉన్నారన్నారు. భారతీయ జనతా పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అనుకూలంగా ఉన్న అందులో ముస్లింలకు రిజర్వేషన్లు అంటే ఒప్పుకోమని కరాకండిగా చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.అందెల మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏ పీ ఎం సీ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు హాజరై ఆయన చేతుల మీదగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ల బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పసునూరు బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసి మాజీ చైర్మన్ మధుమోహన్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( జూలై 25): తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్. రామ చంద్ర రావును తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపాలిటీ బీజేపీ కార్యాలయానికి విచ్చేసిన రామ చంద్రరావును రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్‌తో కలిసి శాలువాతో సన్మానించారు.

## ప్రజా పాలనలో ముఖ్యమత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**కాంగ్రెస్ నాయకులు అవంఛ నరసింహ రాజు రెడ్డి**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 25) : ప్రజా పాలనలో ముఖ్యమత్రి సహయ నిధి నిరుపేదలకు మనో ధైర్యం అని తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అవంఛ నరసింహ రాజు రెడ్డి అన్నారు. మండల కేంద్రం 4వ వార్డుకు చెందిన శిల్ప భర్త బాలకృష్ణ అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిఎడ్డి నారాయనరెడ్డి సహకారంతో ముఖ్యమంతి సమాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా 60వేల రూపాయలు మజూరయ్యాయి. శిల్పకు మంజూరైన 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవంఛ నరసింహ రాజు రెడ్డి చేతుల మీదుగా బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమన్‌గల్లు వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు అజీమ్, జిల్లా నాయకులు రవీందర్‌యాదవ్, ఆమన్‌గల్లు బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు డిగ్రీ కృష్ణ, నాయకులు తుమ్మ నర్సింహ్మా, బోళ్ళ యాదగిరిముదిరాజ్, మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్, కటిక వెంకటేష్, నూకం శేఖర్, కుమ్మరి అంజనయులు, పోతుగంటి మల్లేష్, పురుషోత్తం, పోతుగంటి సురేష్, శ్రీను, తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి : కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 25):పేదలకు సీఎం సహాయనిధి వరంల పనిచేస్తుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి చెందిన చెన్నం పాండు రోడ్డు ప్రమాదంలో గాయపడగా, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్, స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ సహకారంతో సీఎం సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. పేదలకు ఆపత్కాల సమయంలో సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ప్రమాదానికి గురైన పేదలకు కోట్ల రూపాయలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్, శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రధాన రహదారులను పట్టించుకోండి...

- నరకంగా మారిన రహదారులు ...
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 25)ః** ప్రధాన రహదారులు పాడవడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన, పాలకులు పట్టించుకోక పోవడంతో ప్రతి నిత్యం ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.తాండూరు-సంగారెడ్డి మార్గంలో పెద్దేముల్ మండల కందనెల్లి తండా నుండి 24 కిలో మీటర్ల కోటపల్లి వరకు , కందనెల్లి నుండి సుమారు 10 కిలో మీటర్ల దూరం మన్‌సాన్‌పల్లి వరకు రహదారి అడుగడుగున గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నారు.చిన్న పాటి చినుకలు పడిన సమయంలో గుంతలల్లో వర్షం నీరు చేరి ఏ సమయంలో ఏమి జరుగుతుందో అంటు , ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకోని ప్రయాణం చేయవలసి ఉంటుందని పెద్దేముల్, మన్‌సాన్‌పల్లి, కోటపల్లి, మారేపల్లి, గాజీపూర్, బుద్దారం, ఓగ్లాపూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.ప్రతి నిత్యం సంగారెడ్డి, హైద్రాబాద్ ప్రదాన రహదారులపై వందల సంఖ్యలో వహణాలు ప్రయాణం జరుగుతాయి.ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి కనీసం ప్రధాన


పెద్దేముల్ మండల గాజీపూర్ కల్వర్టు వద్ద గుంతలు పడి ప్రమాదంగా మారిన రోడ్డు


రహదారులను బాగుచేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# స్లమ్‌కు గుడ్‌బై - జి ప్లస్3 పక్కా ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధం

### ప్రజలను చైతన్యపరుస్తూ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పర్యటన


పిర్జాదిగూడలోని స్లమ్ ప్రాంతంలో అదనపు కలెక్టర్ రాధిక పర్యటన..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 25):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామిర్ పేట మండలం తూంకుంట,మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ లలోని స్లమ్ ప్రాంతాల్లో చాలీచాలని ఇళ్లలో నివసిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాసులకు ప్రభుత్వం 'జి ప్లస్ 3' లేదా 'జి ప్లస్ 4' అంతస్తుల మల్టీ స్టోరీడ్ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి సిద్ధంగా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు.

ప్రజల సహకారం ఉంటే నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభిస్తామని ఆమె స్పష్టం చేశారు.శుక్రవారం పిర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ స్లమ్ ప్రాంతంలో ఆమె పర్యటించారు. చిన్న స్థలాల్లో ఇబ్బందికర పరిస్థితుల్లో జీవిస్తున్న కుటుంబాలను సురక్షితమైన పక్కా ఇళ్లకు తరలించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని వివరించారు. "నూతన నివాస సముదాయాల్లో విద్య, వైద్యం, మంచినీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులతోపాటు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులో ఉంటాయి. భద్రతతో కూడిన గృహావసరాలు లేకపోతే పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. అందుకే ఈ గృహనిర్మాణ పథకం కీలకం," అని ఆమె పేర్కొన్నారు.పర్యటన సందర్భంగా స్థానికులతో ముఖాముఖి చర్చ నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌ను సందర్శించారు. అక్కడే మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మేడిపల్లి తహసీల్దార్ హాసీనా, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


తూముకుంటలో స్లమ్ ప్రాంతంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

# చెంచుల కుటుంబాలకు అన్ని వసతులు కల్పిస్తాం...

- నియోజక వర్గంలో చెంచులకు
177 ఇందిరమ్మ ఇండ్లు మంజురు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 25)ః** తాండూరు నియోజక వర్గంలోని చెంచులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు పూర్తి స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల చైతన్యనగర్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. చైతన్యనగర్ బస్టాఫ్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అటవి శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు సర్వేలు చేసి అక్కడ ప్రభుత్వం భూమి చుడాలని పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్‌కు ఆదేశాలు జారీ చేశారు. స్థల సర్వే పూర్తి అయిన తరువాత రెవెన్యూ భూమి అని తేలితే అక్కడనే ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాంచడం జరుగుతుందన్నారు. చెంచులకు ఏలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్ మండల చైతన్యనగర్‌కు 163, బషీరాబాద్ మండల నీళ్లపల్లి గ్రామానికి 14 ఇండ్లు మంజురయ్యాయని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్ , కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ ,మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి, జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశంతో పాటు చైతన్యనగర్ నాయకులు, గ్రామస్థులు తదిలరులు పాల్గోన్నారు.


పెద్దేముల్ మండల చైతన్యనగర్ గ్రామంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

# "భూభారతి, రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించండి"

- రెవెన్యూ అధికారులను ఆదేశించిన...
అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి


భూభారతీ సదస్సులలో వచ్చిన ఫిర్యాదుల పురోగతిని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా ప్రతి నిధి,మేజర్ న్యూస్ (జూలై 25):** భూభారతి ద్వారా మరియు రెవెన్యూ సదస్సులలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను తొందరగా వరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కీసర ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారాల పురోగతిని ఆర్డీవో ఉపేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, జాప్యానికి గల కారణాలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,... "సాంకేతిక కారణాలు లేదా వ్యవస్థాపక లోపాల వల్ల ప్రక్రియ ఆలస్యమవుతున్నట్లయితే, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. ప్రజలు ఆశతో అందజేసిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయడం తగదు," అని అన్నారు.అధికారులు తమ బాధ్యతలను సకాలంలో నిర్వర్తించి ప్రజలకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తపస్ మండల అధ్యక్షులు రామాంజనేయులు



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 25)ః** ఉపాధ్యాయుల విద్యా రంగ సమస్యలైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, 2024 లో జరిగిన లోక్ సభ ఎలక్షన్లలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఈ, ఎల్, స్ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగలను నిర్వహించిన ఉపాధ్యాయులకు సి సి ఎల్ స్ మంజూరు చేయాలని, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న నిర్వాహకుల బిల్లులను, ఎగ్ బిల్స్ వారికి చెల్లెలించవలసిన గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం స్కావెంజర్లు నియమించి. గత సంవత్సరం విధులు నిర్వహించిన స్కావెంజర్లకు పెండింగ్లో ఉన్న బిల్లు చెల్లించాలని అలాగే 2008 డీఎస్సీ ద్వారా నియమించబడిన కాంటాక్ట్ ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలని మండల విద్యాధికారి ఇ.వెంకట్ ని మండల అధ్యక్షులు రామాంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ప్రవీణ్ సాయి ,రాజశేఖర్, పృథ్వీ మోహన్ ,వెంకటేష్ ,అశోక్, యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**దోమ, మేజర్ న్యూస్ (జులై 25)ః** దోమ మండల పరిధిలోని గొడగొనిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి నిర్మాణ పనులకు పురోహితులు కవిత నాగమూర్తి ఇంటి నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ దశరథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లలిత,ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, వెన్న చేడ్ భీమయ్య, జాలరి నరసింహులు, చెక్కలమొగులయ్య, చెక్కలి గోపాల్,ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ పార్టీనాయకులు,తదితరులు పాలుగోన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

- రైతుల సంక్షేమ పథకాల అనుసంధానం
- ప్రభుత్వ పథకాల అమలులో కీలకం కానున్న 11 అంకెల ఐడీ
- మండలంలో కొనసాగుతున్న నమోదు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 25) : వ్యవసాయ రంగంలో అన్నదాతల సంక్షేమం కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాలను అర్హులకు మాత్రమే అందించి అనర్హులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దీనిలో భాగంగానే లబ్ధిదారులకు మేలు జరిగేలా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరించేందుకు రైతులకు ఆధార్ కార్డు తరహాలో 11 అంకెలతో కూడిన ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ)ని కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తుంది. ఈ గుర్తింపు సంఖ్య ఇచ్చే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. తాజాగా అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. సొంత భూమి గల రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు, రాయితీలు పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాలైనా రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీతో సంబంధం లేదని అధికారులు తెలుపుతున్నారు.

## రైతులు ఎక్కువ.. నమోదు తక్కువ

మండలంలోని 23 గ్రామపంచాయతీల పరిధిలో 18 వేల మంది రైతులు ఉండగా వీరికి మంచాల, ఆరుట్ల, బోడకొండ క్లస్టర్‌ల ఏఈవోల ద్వారా వ్యవసాయ శాఖ సేవలను అందిస్తుంది. రైతుల నమోదు ప్రక్రియను ఈ నెలలో ప్రారంభించగా మొదట రైతుల నుంచి తక్కువ స్పందన రాగా ప్రస్తుతం ఎక్కువ సంఖ్యలో రైతులు తమ వివరాల నమోదుకు ముందుకు వస్తున్నారు. దీంతో తమ వద్దకు వచ్చిన రైతులందరి వివరాలను నమోదు చేయడం ఏఈవోలకు కష్టతరంగా మారుతుంది.

## నమోదు నెమ్మదిగా..

రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉండటంతో మండలంలోని కొన్ని క్లస్టర్ల పరిధిలో నెట్ సరిగా రాక నమోదు ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుంది. రైతుల వివరాలను నమోదు చేసి వారి సెల్‌ఫోన్‌కు రెండు సార్లు వచ్చే ఓటీపీని ఎంటర్ చేస్తేనే గుర్తింపు సంఖ్య వస్తుంది. కొందరు రైతులు ఆధార్ నంబర్లకు లింక్ అయిన ఫోన్ నంబర్లను ప్రస్తుతం ఉపయోగించకపోవడంతో వారి ఓటీపీ ఎవరికి వస్తుందో తెలియక ఏఈఓలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలా రైతుల వివరాల నమోదులో పలు అవాంతరాలు వస్తుండడంతో వివరాల నమోదులో ఆలస్యం అవుతుందని ఏఈవోలు పేర్కొంటున్నారు.



## కేంద్ర పథకాలకు అర్హులు

పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి. ఇప్పటికే మండలంలో అవగాహన కార్యక్రమాలను రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీని కేటాయిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అందించే పథకాలకు రైతులు అర్హులను చేసేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ ఉపయోగపడుతుంది. రైతులు నేరుగా రైతు వేదికల్లో ఆయా క్లస్టర్ల ఏఈవోల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకుంటేనే కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు – ఎ. శ్రీలత, మండల వ్యవసాయ అధికారి, మంచాల

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజేపి సిద్ధం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:25): శుక్రవారం నాడు స్థానిక ఆర్యసమాజం లో బి జే పి పార్టీ వర్క్ షాప్ నీర్వైంచడం జరిగిందని మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు ఎది ర రాజు ఆధ్వర్యములో జరిగింది అని ఆయన అన్నారు. రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపకల్పన లో బాగంగా ఈ రోజు సమావేశం నిర్వహించారు అని ఆయన అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతి దులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. బీ జె పీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ మన చౌదరి గూడెం మండల ము లోని అన్ని ఎం పి టి సి స్థానాలకు గాను, జెడ్ పి టి సి స్థానానికి కూడా పోటీచేసి విజయం సాధించా లని మచ్చ సుధాకర్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో కంటే ఈ ఎలక్షన్స్ లో బి జే పి పార్టీ పై చాలా యవకులు, మహిళలు మొగ్గుచూపుతున్నారు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా మన బి జే పి పార్టీ దండు కదిలి గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ఓటర్లకు మోటివేషన్ చేయాలని ఆయన సూచించారు. నెళ్ళి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండలం లో నీ ప్రతి బుతూను పటిష్టం చేయాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిగా పనిచేసి అన్ని ఎం పి టి సి స్థానాలను గెలుచు కోవడమే మన ఆశయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి జే పి పార్టీ ఇంచార్జులు కందురి మనోహర్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధనరెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రబారి గా అందే బాబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కుర్మయ్య, గొల్ల మల్లేశ్, అనీల్, ఇంద్రా నగర్ రవి, అయాగ్రమాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూరగాయల సాగు రైతులకు ప్రభుత్వం రాయితీ

**–చేవెళ్ల డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి కీర్తికృష్ణ**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 25) ః కూరగాయలు సాగు చేసే రైతులను ప్రోత్సహిస్తూ తెలంగాణ ప్రభుత్వం రాయితీలను అందిస్తుందని చేవెళ్ల డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి కీర్తికృష్ణ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లా డుతూ.... టమాట, వంకాయ, పచ్చిమిర్చీ, క్యాబేజి, క్యాలీఫ్లవర్ పంట వేయాలనుకునే రైతులకు ప్రభుత్వం ఉద్యాన శాఖ నుంచి రాయితీతో కూడిన నారును అందిస్తుందన్నారు. కూర గాయలు సాగు చేయాలనుకునే రైతులు 40 నుంచి 50 రోజుల ముందే దరఖాస్తు చేసుకుంటే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఈవో) జీడిమెట్ల నుంచి నారు అందించడం జరుగుతుందన్నారు. అలాగే పందిరీ సాగు, మల్చింగ్ సాగు చేసే రైతులకు సైతం ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8977714222 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బుర్హాన్ ఖాన్ చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 25):వర్షాలు పడుతున్న సందర్భంగా జల్ పల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ కోరారు. అత్యవసరం ఉంటే తప్ప బయటికి వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల బుర్హాన్ ఖాన్ చెరువును పరిశీలించారు. ప్రస్తుతం చెరువులో ఉన్న వాటర్ లెవెల్, చెరువు సామర్థ్యాన్ని పరిశీలించారు. రాబోయే రోజులలో వర్షం కారణంగా చెరువు నిండిన, ఉస్మాన్ నగర్ ప్రాంతం ముంపునకు గురి కాకుండా తూమ్ నుంచి నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు.ముంపు ప్రాంతమైన ఉస్మాన్ నగర్, మల్లాపూర్ ప్రజలకు ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని ఆయన తెలిపారు. భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా బుర్హాన్ ఖాన్ చెరువు సమీపంలో ఉన్న ఉస్మాన్ నగర్ ప్రజలు వర్షాలతో ఎలాంటి ప్రమాదం పొంచి ఉన్న మున్సిపల్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మజర్ అలీ, మున్సిపల్ పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, సిబ్బంది,తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించేందుకు

## క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ముందంజ : ఫౌండేషన్ చైర్మన్ కందాల కుశాల్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 25) :సామాజిక సేవలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మా వంతు గా కృషి చేస్తున్నామని క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ చైర్మన్ కందాల కుశాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువగల 35 డూయల్ డెస్క్ లను అందజేశారు.ఈ సందర్భంగా కుశాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు.గతంలో కోహెడ ప్రభుత్వ పాఠశాలలకు ఐదు లక్షల రూపాయలతో కిచెన్ షెడ్డు ను నిర్మించడం జరిగిందన్నారు.పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి భాయి, ఉపాధ్యాయులు దన్నే రాజు, లక్ష్మణ్, అమర్ సింగ్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 25) ః మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్‌భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 142మున్సిపాలిటీలు, 2 గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్లు, 17 మున్సిపల్ కార్పోరేషన్‌లలో కలిపి దాదాపుగా 84వేల మంది కార్మికులు వివిధ క్యాటగిరిలో పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు ఉన్నారు.

# అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



**మండల విద్యాధికారి రాందాస్**

మంచాల, మేజర్ న్యూస్ (జులై 25) : అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో రోజూ లైబ్రరీ పీరియడ్‌లను కేటాయించి విద్యార్థులు దారళంగా చదివే విధంగా వారిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాధికారి రాందాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ మొదటి సమావేశం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు)లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విధిగా గ్రంథాలయ పుస్తకాలు చదివించడానికి ప్రత్యేక పీరియడ్ కేటాయించాలన్నారు. పుస్తక పఠనం అనంతరం మూల్యాంకన జరిగే విధంగా చూడాలన్నారు. అన్ని పాఠశాలలో ఎఫ్ఎల్ఎల్ బేస్ లైన్ టెస్ట్ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ నారాయణ రెడ్డి, ఆర్పీలు పద్మ రాణి, నాగరాజు, శ్రీకాంత్, రాజు, శివకుమార్, సీఆర్పీలు జగదీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "మన ఊరు మన బడి"... బిల్లుల కోసం ఎదురుచూపు...

● కొడంగల్‌లో ఒకలా ?, మిగిలిన చోట్ల ఒకలా ? ● కాంట్రాక్టర్ రవి ప్రసాద్





**బషీరాబాద్, మేజర్ న్యూస్(జూలై 25):** బషీరాబాద్ మండల పరిధిలో పలు ఎక్మై జీవన్గీ బషీరాబాద్ గ్రామాలలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తి చేసినా బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు.కొందరు అప్పులు తెచ్చి మరీ పనులు చేసినప్పటికీ, బిల్లులు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వివరాలు: బిల్లుల కోసం ఎదురుచూపు:** "మన ఊరు మన బడి" పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు కాంట్రాక్టర్లకు సకాలంలో అందడం లేదు. దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

**అప్పుల ఊబి:** కొందరు కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసినప్పటికీ, బిల్లులు రాకపోవడంతో అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నారు.

**పనులకు ఆటంకం:** బిల్లులు రాకపోవడంతో పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు వెనకడుగు వేస్తున్నారు, దీనివల్ల పనులు ఆలస్యం అవుతున్నాయి.

**విద్యార్థుల ఇబ్బందులు:** పనులు పూర్తి కాకపోవడంతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ఆలస్యమవుతోంది, విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారు.

**అధికారుల చుట్టూ తిరుగుడు:** కాంట్రాక్టర్లు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ, సమస్య పరిష్కారం కావడం లేదు.

**కొడంగల్‌లో ఒకలా, మిగిలిన చోట్ల ఒకలా:** కొన్ని ప్రాంతాల్లో బిల్లులు చెల్లించినప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. దీనిపై కాంట్రాక్టర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఇదేం దుస్థితి - అధ్వానంగా రోడ్లు...

● సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం..

● బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు



**పూడూర్ ,మేజర్ న్యూస్ (జూలై 25):** ఎన్ని ప్రభుత్వాలు మారిన గ్రామాల రూపురేఖలు మారడం లేదని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు అన్నారు.ఎన్నికలు ఉంటేనే నాయకులకు ప్రజలు గుర్తుకు వస్తారా అని మండిపడ్డారు.శుక్రవారం మండల పరిధిలోని మన్నెగూడ,చెన్గోముల్ రోడ్డు అధ్వానంగా మారడంతో గ్రామస్తులతో కలిసి ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్గోముల్ నుంచి మన్నెగూడ, అంగడి చిట్టంపల్లి నుండి కంకల్ వెళ్లే రోడ్లు అద్వానంగా మారాయని తెలిపారు. రోడ్డుకిరువైపులా ప్రమాదకరంగా ముళ్లపదలు, రోడంతా గుంతలమయంగా మారడంతో ఆటోలు,బైకులు నడపడం నరకంగా ఉందన్నారు. వర్షాకాలంలో విద్యార్థులు సరైన సమయంలో స్కూలుకు వెళ్లాలన్న ప్రజలు నిత్యావసరాల కొరకు గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న ప్రయాణం నరక ఉందని తెలిపారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్లు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పరియ అసెంబ్లీ కో- కన్వీనర్ మనోహర్ గౌడ్,ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్,గ్రామస్తులు సత్తయ్య, హైమద్,గోవర్ధన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి ఏజెంట్ల నియమకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి...

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 25):జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాజకీయ ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పోలింగ్ స్టేషన్‌ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నుద్దేశించి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ...బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని, ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించినట్లు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, వివిధ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్, సత్యనారాయణ, ఫెరోజ్, రాజేంద్ర గౌడ్, అనిల్ యాదవ్, మహిపాల్, సతీష్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శనం



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (జూలై 25):** వికారాబాద్ జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్, బషీరాబాద్ మండల ప్రత్యేక అధికారి "సుదర్శనం" బషీరాబాద్ మండల కేజీబీవీ పాఠశాలను అకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంట్, కంప్యూటర్ రూమ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించరూ పాఠశాల పరిసరాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో విద్యాధికారి రాములు విద్యార్థులతో కలిసి "సహపంక్తి" భోజనం చేశారు.



# కేజీవీబీలో ఉపాధ్యాయుడిగా మారిన తాండూర్ సబ్ కలెక్టర్

● కేజీబీవీ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

● విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి



యాలాల మేజర్ న్యూస్( జూలై 25) మండల కేంద్రంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ఉపాధ్యాయుడి అవతారం ఎత్తారు.కేజీబీవీ పాఠశాలను తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు.పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సందేహాలను ఉపాధ్యాయుడిగా నివృత్తి చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని, విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటా రు. బోధనా పరికరాలను బోధనలో ఉపయో గించడం వల్ల విద్యార్థి తాను చదువుకున్న దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాల లోని విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.డిజిటల్ బోధన వల్ల విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ విషయాలు విద్యార్థులు నేర్చుకుంటారని, నూతన పద్ధతిలో ఉపాధ్యాయులకు సులువుగా బోధించే వీలు కలుగుతుంది.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడంతో పాటు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు తాండూరు సబ్ కలెక్టర్ తెలిపారు,వారి వెంట యాలాల ఎమ్మార్వో వెంకటస్వామి కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు మంగమ్మ, కృష్ణవేణి, గీతారాణి మమత రంజిత సిబ్బంది ఉన్నారు.

## పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 25)**

కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఆలయ ఈవో బాలస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హుండీ లెక్కించారు. హుండీ మొత్తం రూ.1 లక్ష 46వేల 255 రూపాయలు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలయ హుండీలో వచ్చిన ఆదాయాన్ని మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివ సేవ సమితి కార్యకర్తలు, ఆలయ కమిటీ ధర్మకర్తలు పాండు శర్మ, దశరథం, గ్రామస్తులు, పాల్గొనడం జరిగింది.

## కేటీఆర్‌కు మేడ్చల్ బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం



**మేడ్చల్ మేజర్ న్యూస్, (జూలై 25):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు మేడ్చల్ జిల్లాలో ఘన స్వాగతం లభించింది. హైదరాబాదు నుండి కామారెడ్డికి వెళ్తున్న కేటీఆర్ కాన్వాయ్ ఓఆర్ఆర్ జంక్షన్ వద్దకు చేరుకోగానే, గుండ్లపోచంపల్లి మరియు మేడ్చల్ ప్రాంతాల బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో వచ్చి శుక్రవారం స్వాగతం పలికారు.

● జన్మదిన శుభాకాంక్షలతో
పూలమాలలు, శాలువాలతో సన్మానం

కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ప్రాంతంలోని రాజకీయ పరిస్థితులను కేటీఆర్ నేతలతో చర్చించారు. స్వాగత కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, ఎల్లంపేట మున్సిపాలిటీ సీనియర్ నేతలు - డబిల్పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, బబుల్ రెడ్డి, డబిల్పూర్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు సద్ది సురేష్ రెడ్డి, మేడ్చల్ మాజీ కోఆప్షన్ సభ్యులు యూనిస్ పాషా, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు భాగ్యరెడ్డి, మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, బేరి బాలరాజు, అక్కిడి నవీన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 25): వికారాబాద్ పట్టణంలో ఇటీవల మరణించిన కీ.శే. డాక్టర్ మృదుల కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్. ఆయనతో పాటు స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## యూరియాపై అపోహలు వద్దు..

" జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నంలి

**పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 25):**
ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా,మందులు నిల్వ ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రైతు వేదిక భవనంలో ఉన్నతాధికారుల తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు.. జిల్లాలో మొత్తం 3.78 లక్షల ఎకరా లలో పంట సాగు చేసినట్లు తెలిపారు. పత్తి, మొక్కజొన్నకంది ,పెసర మినుములు తదితర పంటలు సాగు చేసినట్లుతెలిపారు.1.20 లక్షల ఎకరాల వరి సాగుకు సిద్ధంగా ఉందన్నారు.రైతులు యూరియా దొరకడం లేదని నిలువ చేసుకోదని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రోస్, ఫర్టిలైజర్ షాపులలో యూరియా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత పై పంటకు యూరియా వెయ్యాలన్నారు.పొలాలలో నీళ్లు నిలుస్తే కాలువల ద్వారా నీటిని బయటికి పంపాలని సూచించారు. రైతులకు సరిపోయినంత యూరియా అందుబాటు లో ఉందని ఎవరైనా యూరియా దొరకడం లేదని




కృత్రిమ ఆపోహాలు కలిగిస్తే నమ్మొద్దని సూచించారు. డీలర్లకు సూచన సలహాలు.. తమ దుకాణాల లో స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకోవాలని చూస్తే సహించేది లేదన్నారు. యూరియాను వ్యవసాయతర పంటలకు విక్రయించరాదని తెలిపారు.యూరియా నిలువకు సంబంధించి స్టాక్ బోర్డ్ ధరల పట్టికను విధిగా బోర్డు పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ధరలకు ఎరువులను అమ్మాలని ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువులు అమ్మకాలు జరగాలని సూచించారు.లేదని ఇష్టరీగా వ్యవహరిస్తే చట్టరీత్య చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో తులసిరామ్ పాల్గొన్నారు.

## చదవడం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్యయత్నం



చికిత్స పొందుతున్న విద్యార్థినీ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 25)**
చదవడం ఇష్టంలేదంటూ తలకు పెట్టుకునే పేన్ల మందు సేవించి విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచే సుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ మండలం చెంచుపల్లికి చెందిన కళ్యాణ్ తన అన్న కూతురు జానమ్మ(11)ను గత సంవత్సరం బెస్ట్ ఆవలేబుల్ స్కూల్ ప్రవేశపరీక్ష ద్వార కుల్కచర్ల మండల కేంద్రంలోని కేవీఎం పాఠశాలలో ప్రవేశాన్ని పొందారు. కాగ ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న జానమ్మ గురువారం తనకు చదువుకోవడం ఇష్టం లేదని ప్రిన్సిపాల్ సాయి దగ్గరకు వెళ్ళగా ఆయన ఆమే బాబాయ్ కళ్యాణ్‌కు ఫోన్ చేయించి మాట్లాడి సముదాయించారు. అయితే శుక్రవారం ఉదయం జానమ్మ గుర్తు తెలియని తలకు పెట్టుకునే పేన్ల మందును త్రాగింది. అనంతరం తాను పేన్లమందును త్రాగానని తల, కడుపునొస్తుందని ఉపాధ్యాయులకు సూచించింది. విషయాన్ని తెలుసుకున్న ప్రిన్సిపాల్ సాయి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పంపించగా వారు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. అనంతరం పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్సకై వికారాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగింది ఇటి విషయంపై తమకు ఎలాంటి పిర్యాదు. అందలేదని పోలీసులు తెలిపారు.

## వైభవంగా ఐశ్వర్య,అష్టలక్ష్మీ మహా యాగము



**కందుకూరు,మేజర్‌న్యూస్( జూలై 25):** ఐశ్వర్య, అష్టలక్ష్మి మహా యాగం, లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని కొత్తగూడ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీశ్రీశ్రీ సత్య సూర్యనారాయణ వాసవి రామలింగేశ్వర అంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం పురస్కరించుకుని శ్రీమాత చండి ఉపాసకులు రేవళ్ల రాజు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.ఉదయం 6 గంటలకు మహిళలచే లక్ష కుంకుమార్చన కార్యక్రమంతో ప్రారంభంతో ఐశ్వర్య, లక్ష్మి మహా యాగాలు మధ్యాహ్నం పూర్ణాహుతి నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా దంపతులు యాగంలో పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శంకరన్న జెర దేకో...?

● తుంపల్లి రోడ్డు ధిన అవస్థ...!
● గత ప్రభుత్వ నిర్లక్ష్యం,
తరచూ రోడ్డు ప్రమాదాలు..?
● అడుగడుగున పెద్ద పెద్ద గోతులు...!

**జిల్లేడు- చౌదరి గూడెం మేజర్‌న్యూస్:(జూలై: 25):**
చౌదరి గూడెం మండల కేంద్రము నుండి వయ తూము పల్లి నుండి కొందుర్గు కు వెళ్ళే రోడ్డు వెంబడి వెళ్లే ప్రయాణికులకు పెద్ద శాపంగా మారిందని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం వల్లనే ఈ రోడ్డు కు ఈ గతి పట్టిందని పలువురు వాహన చోదకులు తెలిపారు. చౌదరి గూడెం నుండి కోందుర్గు ద్వారా షాద్ నగర్ వెళ్ళాలంటే ద్విచక్ర వాహనాల రాకపోకల కు సైతం నరకయాతన అనుభవిస్తున్నామని అవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకరన్న గత ఎలక్షన్‌ల ప్రచారంలో హామీ ఇచ్చారు. కానీ నియోజక వర్గంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన మీరు, ఇక్కడ తూంపల్లి రోడ్డు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. చౌదరి గూడెం నుండి లాల్ పహాడ్ నుండి వెళ్లే ప్రయాణికులకు అదనంగా 6. కిలో మీటర్లు ఎక్కువ తిరుగాల్సి వస్తుందని, ఇప్పటికైనా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ చొరవ తీసుకుని రోడ్డు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు. ఎక్కడ అడుగు పెడితే అక్కడ అరగజం లోతు గుంతలు ఉన్నాయని షాద్ నగర్ లో నీ సంబంధిత అధికారుల కు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఎదిఏమైన ఎమ్మెల్యే శంకరన్న స్పందించి వెంటనే పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.





# ఆరోగ్య శిబిరాలను పారిశుద్ధ్య సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

● పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు



మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జూలై 25):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందికి మరియు స్వయం సహాయక సంఘాల మహిళలకి నిర్వహించే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సమస్య ఉన్నా, ప్రారంభ దశలోనే నిర్ధారించి, దానికి అనుకూలంగా మందులను అవసరమైన చికిత్సలను అందిచడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ రకాల విభాగాల వైద్యులచే ఆరోగ్య శిబిరాలను ప్రతివారం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని అన్నారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ని సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలని అభినందించారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ టిఎస్ విఎన్ త్రిలేశ్వరరావ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మేడిపల్లి తహసిల్దార్ హసీనా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, డిప్యూటీ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ వినిల్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇషా హాస్పిటల్ వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ పాఠశాలలో హరితహారం



దోమ, మేజర్‌న్యూస్ (జులై 25): జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అధికారులు హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్యామ మండల విద్యాధికారి వెంకట్, ప్రధానోపాధ్యాయులు శ్రీవిద్య మాట్లాడుతూ... సమాజ హితానికి మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమని పిల్లలకు చిన్నప్పటినుంచి మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాకే నాంపే ఏక్ పేడ్ అనే నినాదం ఇచ్చారని ఈ సందర్భంగా విద్యార్థినిలకు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల లోపల క్రమశిక్షణ,, పర్యావరణం పై అవగాహన ఏర్పడుతుందని తెలియజేశారు. ఈపాఠశాల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు,ఆవరణంలో సుమారుగా 65 మొక్కలు నాటామనీ తెలియజేశారు.వీటిలో పువ్వుల మొక్కలు ,నీడ నిచ్చే మొక్కలు, పండ్లమొక్కలు నాటమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం



దోమ, మేజర్ న్యూస్ (జులై 25): దోమ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ లో భాగంగా దోమ మండల విద్యాధికారి వెంకట్ కిష్టాపూర్, దాదాపూర్ కాంప్లెక్స్ స్కూల్ వారిగా రివ్యూ శుక్రవారం నిర్వహించారు. స్కూల్ ఎంరోల్మెంట్ క్లాస్ వారిగా బాయ్స్ గర్ల్స్ వివరాలు,ఎఫ్ ఆర్ యస్ ఆన్లైన్ ఎంట్రీ 100% చెయ్యాలి అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ – బేస్ లైన్ ఎల్. ఐ. పి,ఆన్లైన్ ఎంట్రీ,జీపీ , ఇపి , ఎఫ్ పిచెయ్యాలి,టెస్ట్ బుక్,నోట్ బుక్,వర్క్ బుక్, యూనిఫామ్ ఆన్లైన్ చేయడం,ఎఫ్ ఏ 1పరీక్ష పూర్తి చేసి ఆన్లైన్ చెయ్యాలి, (ఓ.యస్.సి )బడి బయటి పిల్లల సమాచారం మీ స్కూల్ లో నెల నుండి బడికి రాని విద్యార్థుల డిటైల్స్ టాయిలెట్ లేని స్కూల్ ,కంపాండ్ వాల్, కిచెన్ షెడ్ వివరాలు యూ డైస్' లో స్టూడెంట్స్ – టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,యం డి యం, మెస్సేజ్ రోజు వారిగా పంపాలి ,యం.డి.యం.మెనూ ఫాల్లో చేయడం, వంట పరికరాలు క్లిన్ చేయడం,సి గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, ప్రశాస్త్ అప్ పూర్తి చేయడం టీ. ఎల్. యం. తో విద్య బోధన చెయ్యాలి,తదితర అంశాలు గురించి రివ్వు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ కిష్టాపూర్ కాంప్లెక్స్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో కొలిచినప్పుడే ప్రజలకు సుఖ శాంతులు

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ప్రత్యేక పూజలలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 25) : గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో కొలిచినప్పుడే సుఖ శాంతులు సిద్ధిస్తాయని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, మహాంకాళీ, ఈదమ్మ ఆలయాల తృతీయ వార్షికోత్సవం పూజలు వైభవం గా శుక్రవారం జరిగాయి. ఉత్సవంలో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనం, మంటపారాధన, ఉత్సవమూర్తులకు అభిషేకం, గణపతిహవనం, మూలమంత్రహవనం, మహాపూర్ణాహుతి, ఆశీర్వచనం జరిగాయి.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.రెడ్డి, వైస్ చైర్మన్ పొలగోని వెంకట స్వామి గౌడ్, డైరెక్టర్లు అల్వాల దర్శన్ గౌడ్, రాధారం యాదగిరి, దర్శబోయిన శ్రీనివాన్ ముదిరాజ్, జితేందర్ నాయక్, పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు బాలగోని చిన్న నర్సింహా గౌడ్, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కొంతం శంకర్ రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి, నానావత్ భిక్కు నాయక్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శంకర్ గౌడ్, తౌర్య నాయక్, రాంరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, బోదాసు వెంకటేష్, రాధారం పెంటయ్య, శ్రీశైలం, చౌదరిపల్లి నర్సింహా, సింగారం మహేష్ పనులాది మల్లేష్, గోపు మారెడ్డి, లక్ష్మణ్ రావు, ప్రణత్, వార్షిత్, వేణు మాధవ రావు, యుగంధర్ పంతులు, కార్తీక్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిది



దోమ, మేజర్‌న్యూస్ (జులై 25): పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల మంజూరు అయినా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బొంపల్లి గ్రామానికి చెందిన బెస్త నరేష్ కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 46000 రూపాయల చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించడం జరిగింది. ఈ సందర్బంగా వాళ్ళు మాట్లాడుతూ సిఎం రిలీఫ్ పండు చెక్కు అవసరాల నిమిత్తం ఎంతో ఉపయోగపడుతుంది అని,ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొంపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాము,హైమద్,బీమయ్య కాంగ్రెస్ పార్టీ యువకులు శేఖర్,రమేష్,భాస్కర్, ఇంత్యాజ్, మహేష్, బసీర్,రమేష్,అశోక్, అంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజనం రుచికరంగా ఉండేల చుడాలి...

● గ్రంధాలయ పుస్తకాలు చదివించేల ఉపాద్యాయులు కృషి చేయాలి ● మండల విద్యాధికారి నర్సింగ్‌రావు.

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 25):

విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండేల చుడాలని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ సమావేశంలో హజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంను మెను ప్రాకారం అందచేయాలన్నారు. విద్యార్థులకు ఇచ్చె గుడ్లు తప్పకుండా ఇవ్వాలని , గుడ్లు సక్రమంగా ఇవ్వడం లేదని పిర్యాదులు వస్తే విచారణ చేపట్టి తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంప్లెక్స్ సమావేశంలో చెప్పిన అంశాలను ఉపాద్యాయులు తప్పకుండా పాటించాలన్నారు. గ్రాంధాలయం యొక్క ఆవశ్యకతను, మరియు ప్రతి పాఠశాలల్లో గ్రందాలయం పుస్తకాలను విద్యార్థులు చదివేల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠ్య పుస్తకాల వివరాలు ... నోట్ బుక్కుల వివరాలు ...వర్క్ బుక్‌ల వివరాలను నిర్ణిత సమయంలో అప్లోడ్ చేయాలని ప్రదానోపాధ్యాయులకు సూచించారు. పలు పాఠశాలల్లో కొంత మంది ఉపాద్యాయులు సమయపాలన పాటించడం లేదన్న ఆరోపనలు కూడ వస్తున్నట్లు తెలియచేశారు. ప్రతి ఉపాద్యాయుడు సమయపాలన పాటించేల చుడాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయు రాలు సునీత , తట్టెపల్లి హెచ్ఎం బోబప్ప, ఆర్సీలు నర్సిరెడ్డి, రాఘవేందర్, శోభన్‌బాబు, తదితరులు పాల్గోన్నారు.పెద్దేముల్ బాలికల ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నా భోజన పథకాన్ని ఎంఈఓ పరిశీలించారు.



పెద్దేముల్ బాలికల ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నా భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

# నిరుపేదలకు అండగా జర్పుల రాధా కృష్ణ చారిటబుల్ ట్రస్ట్

★మండలంలోని వివిధ తాండాలు, గ్రామాల మృతుల కుటుంబాలకు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్







కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 25) : ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తూ కోట్ల రూపాయల నిధులతో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ సేవానిరతిని కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు కొనియాడుతున్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు మేనమామ కానుక, 21వేల రూపాయల ఆర్థిక సహాయం మొదలుకొని ప్రమాదాలకు గురై గాయపడ్డవారికి, అకాలమృతికి గురైన కుటుంబాలకు విరివిగా ఆర్థిక సహాయం అందిస్తూ ఆపదలో అండగా తానున్నానని భరోసా నింపుతున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల మన్ననలు పొందుతున్నది. ఈ క్రమంలో కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు మృతుల కుటుంబాలను శుక్రవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి తన ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ముందుగా మైసిగండి గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ శేషు, జటావత్ చందన్ కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చరికొండ గ్రామ పంచాయతీకి చెందిన నీలాల యాదయ్య, బోయినగుట్టతాండకు చెందిన హన్ని కుటుంబాలను పరామర్శించి తన ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయలు చొప్పున ఇద్దరు కుటుంబాలకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్, లాల్‌కోట భారతమ్మనర్సింహ్మ గౌడ్, మాజీ ఎంపిటిసి సక్రి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదయ్య, నాయకులు జంగయ్య, గోపాల్, శంకరయ్య, వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, మల్లేష్, రాజశేఖర్, జైపాల్, పత్తి, రవి, శ్రీను, గోపి, అంజి, ఈశ్వర్, భాస్కర్, శంకర్, లాలు, గోపాల్, సుబ్బు, దర్గయ్య, సాబేర్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ స్పెషల్ డ్రైవ్ డిగ్రీ అడ్మిషన్లకు ఆహ్వానం

## బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాద్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 25):గ్రామీణ యువతకు నాణ్యమైన భవిష్యత్తుకు వేదిక బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల అని దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్లకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాద్ కోరారు. ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ విద్యా శిక్షణ ఉపాధి అవకాశాల్లో ముందడుగు వేస్తున్న బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2021 సం..లో స్థాపింపబడినప్పటి నుండి ఆశాజనకంగా ప్రగతి పథంలో పురోగమిస్తుందని అన్నారు. నేటి టెక్నాలజీ ఆధారిత ప్రపంచానికి అనుగుణంగా మారుతూ గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు కొత్తదారులు వేసే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్నత విద్య నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ ( దోస్త్ ) ద్వారా ప్రవేశ ప్రక్రియ కొనసాగుతుందని, నాలుగో విడత స్పెషల్ డ్రైవ్ నమోదు జూలై 25 నుండి జూలై 31 వరకు పూర్తి కాగా ఆగస్టు 3న సీట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. దోస్త్ నాలుగో విడత అడ్మిషన్స్ 2025 ఆన్లైన్ నమోదు వెబ్ ఆప్షన్లు జూలై 25 నుండి జూన్ 31 వరకు జరగగ సీట్లు ఆగస్టు 3 నా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వసతులు తక్కువ ఖర్చుతో సుస్థిర విద్య మౌలిక వసతులు భద్రత వాతావరణం గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని బడంగ్ పేట్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఈ లక్షణాలన్నిటినీ సమృద్ధిగా కలిగి ఉండే విద్యార్థుల విశ్వాసాన్ని పొంది విద్యాసంస్థగా నిలుస్తుందని డాక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ అన్నారు.

★విద్యార్థులకు సూచన

విద్యార్థులు దోస్త్ వెబ్సైట్ ద్వారా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అవసరమైన సహాయాన్ని పొందడానికి లేదా మరింత సమాచారం కోసం తమ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించాలని ప్రొఫెసర్ తెలిపారు.

# శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

▶▶ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజ్ రామచంద్రరావు కు ఘన సన్మానం

▶▶ బడంగ్ పేట్ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఎం. రాఘవరావు

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 25):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ ముద్దుబిడ్డ నారపరాజ్ రామచంద్రరావు శుక్రవారం నాడు బడంగ్ పేట్ ప్రాంతంలోనున్న శ్రీశ్రీ వెంకటేశ్వర ఆలయని సందర్శించి ప్రతీక పూజలు నిర్వహించారు. వివిధ పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు మంగు రాఘవరావు ప్రధాన కార్యదర్శి ప్రమోదు కొటార్ చక్రవర్తుల జగన్మోహనాచార్యుల ఆధ్వర్యంలో అతిథులు ఘనంగా సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా శివ నారాయణపురంలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రావలసిందిగా కోరడంతో ఆయన రావడం జరిగిందని రామచంద్రరావు తెలిపారు. అనంతరం మంగు రాఘవరావు, ప్రమోదు కొటార్, చక్రవర్తుల జగన్మోహనాచార్యులు రామచంద్రరావు వెంట విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు తో పాటు మహేశ్వరం



నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాములు యాదవ్ పూర్ణకుంభంతో పలువురికి స్వాగతం పలికి విచ్చేసిన అతిథుల అందరికీ బ్రాహ్మణ సంఘం సభ్యులందరూ శాలువాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు పొందారు.

# ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా వినోద్ కుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 25):జల్ పల్లి మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సమన్వయకర్త స్వర్ణ గంటి సుభాష్, జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, జల్ పల్లి ఐఎన్టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్, జనరల్ సెక్రటరీ భాను ప్రసాద్, తుక్కుగూడ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు, బడంగ్పేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొల్లపల్లి కుమారస్వామి, వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్, జల్ పల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందెం కొండల్ యాదవ్, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు మాధవ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ : ఏసీపి జానకి రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 25):రౌడీ షీటర్లు తమ తీరు మార్చుకోకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఏసీపీ జానకి రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి జానకి రెడ్డి మాట్లాడుతూ. రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఆదేశాల మేరకు రాబోయే వినాయక చవితి ఇతర పండుగల నేపథ్యంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రౌడీ షీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటినుండి రౌడీషీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా గానీ తల దూర్చి, ప్రజల శాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఇకనుంచి ఉపేక్షించే సమస్య లేదని, వారిపై పీడియాక్ట్ లు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 25):యువతి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ, కెనరా బ్యాంక్ సమీపంలో ఉంటున్న ఎం మహాదేవ రెడ్డికి ఐదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతని చిన్న కుమార్తె భవాని (20) తన 4వ కూతురు గాయత్రీతో కలిసి రాజేంద్రనగర్ లోని కాటేదాన్ లో ప్లాస్టిక్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఈ నెల 23న సాయంత్రం 6:30 గంటలకు తన చిన్న కుమార్తె భవాని కూరగాయలు కొనడానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఇంటి నుండి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో మహదేవ తన కూతురు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోయింది. అయితే తన కూతురిని సజిత్ అనే వ్యక్తి తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ మహాదేవ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# భూ భారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం...

● రైతు సమస్యలపై న్యాయ సాగు యాత్ర..

● భూభారతి రూపకర్త భూమి సునీల్



**పూడూర్, మేజర్ న్యూస్ (జూలై 25):** భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించడానికి న్యాయ,సాగు, యాత్ర చేపట్టినట్లు భూభారతి రూపకర్త భూమి సునీల్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సాగు,న్యాయ, యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతితో పోర్టల్ ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలోని సెక్షన్ 4(6) ప్రకారం భూ సమస్యలన్నీ 80 శాతం పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆర్ఎస్ సార్,పాసుబుక్కు ఉన్నద,లేదా, సాదా బైనామా,సర్వేనెంబర్ మార్పు, రైతుల పేర్లు మార్పు చేర్పులు లాంటి సమస్యలతో రైతులు సతమతమవుతున్న వారి సమస్య పరిష్కారానికి సెక్షన్ 6 ప్రకారం ఆర్డిఓ మీ సమస్యలు పరిష్కరిస్తారని సూచించారు. అనంతరం పలువురు రైతులుఅసైన్డ్ భూములకు పట్టా హక్కులు కల్పించాలని కోరగా, ప్రభుత్వం ఈ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.రైతు దేవనోని గూడా వెంకటయ్య దళారీ వ్యవస్థను రద్దుచేసి, మార్కెట్ చట్టాలను తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అంశాన్ని భూభారతి చట్టంలో పొందుపరిచిందని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూదాన్ కమిటీ మాజీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం తాసిల్దార్ భరత్ డిప్యూటీ తాసిల్దార్ వెంకట చారి ఏవో తులసి రామ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ నాయకులు శ్రీనివాస్ రఘురాంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి వెంకట్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ దేవి అవతారమెత్తిన తుల్జా భవాని మాత

● శ్రావణ మొదటి శుక్రవారం అమ్మ వారిని ప్రత్యేక పూజలు

● పూజారి రాజు పంతులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 25):** పెద్దేముల్ మండల పెద్దేముల్‌తండాల్లో శ్రావణ మాసం మొదటి శుక్రవారం తుల్జా భవాన్ని మాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజారి రాజు పంతులు, గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.శ్రావణ శుక్రవారం మొదటి రోజు కావడంతో తుల్జా భవాన్ని మాతను లక్ష్మీ అవతారంగా మెత్తించారు. శ్రావణ మాసం నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. సుమారు తొమ్మిది సంవత్సరాల నుండి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పెద్దేముల్‌తండాతో పాటు పెద్దేముల్, తాండూరు, ధారూర్, కుంచారం, బంట్వారంతో పాటు పలు గ్రామాల నుండి భక్తులు రావడం జరుగుతుందన్నారు.పెద్దేముల్ తండాకు చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు మేహన్‌సింగ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు అధ్వర్యంలో తండాలో సుమారు 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు.శ్రావణ మాసం నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పూజ కార్యక్రమంలో భక్తులు ఎవరైన పాల్గోన వచ్చని పూజారి పంతులు రాజు తెలియచేశారు.మారు మూల గ్రామంలో అమ్మ వారి దేవాలయం నిర్మించడంతో దేవాలయంతో పాటు పెద్దేముల్‌తండా అభివృద్ధి చెందుతుందని పలువురు తెలియచేశారు.



పెద్దేముల్‌తండాల్లో శ్రావణ శుక్రవారం పూజలు అందుకుంటున్న తుల్జా భవాని మాత

## యాదగిరిగుట్ట, కీసర గుట్టల వరకు మెట్రో విస్తరణ : సుదర్శన్ రెడ్డి

పుణ్యక్షేత్రాలకు మెట్రో సౌకర్యం కల్పించాలంటూ ఎంపీ ఈటెలకు వినతి



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 25) :** తెలంగాణ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రా లు అయిన యాదగిరిగుట్ట మరియు కీసర రామలింగేశ్వర ఆలయాల వరకు మెట్రో రైలు మార్గాన్ని విస్తరించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కోరేలా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఉదయం ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో పాల్గొంటున్న ఎంపీ ఈటెలను కలిసి ఈ వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రం అభివృద్ధి చెందినదనీ, భక్తుల సంఖ్య భారీగా పెరిగిందనీ తెలిపారు. అలాగే చారిత్రక, శైవ ఆధ్యాత్మిక ప్రాశస్త్యంతో కూడిన కీసర గుట్టకు కూడా భారీగా భక్తులు వచ్చే పరిస్థితిలో, మెట్రో రైలు సౌకర్యం కల్పిస్తే లక్షలాది ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందన్నారు.రాష్ట్ర మాజీ మంత్రిగా, ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడిగా ఉన్న అనుభవంతో ఈటెల రాజేందర్ ఈ ప్రతిపాదనను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, అంగీకారం పొందేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## పెద్దేముల్ మీదుగా బిదర్ బస్సు ప్రారంభం

– తాండూరు నుండి ఉదయం 6 గంటలకు ...మధ్యాహ్నం 1-30 నిమిషాలకు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 25):** తాండూరు డిపో నుండి పెద్దేముల్ మీదుగ వెళ్లే బిదర్ బస్సును శుక్రవారం పెద్దేముల్ మండల నాయకులు పూజలు చేసి ప్రారంభం చేశారు. తాండూరు నుండి ఉదయం 6గంటలకు, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు. బిదర్ నుండి తాండూరుకు ఉదయం 9.30 నిమిషాలకు , సాయంత్రం 5 గంటలకు బిదర్ నుండి వెళుతుందని పెద్దేముల్ మండల కాంగ్రెస్ నాయకులు రియాజ్ తెలియచేశారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తాండూరు డిపో మేనేజర్ సురేష్‌తో పలు మార్లు మాట్లాడి బస్సు వేయించడం జరిగిందని రియాజ్ తెలియచేశారు. దీంతో బిదర్ నరసింహస్వామి దేవాలయంకు వెళ్లె ప్రయాణికులతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లె ప్రయాణికులకు , శ్రావణ మాసం సందర్భంగా దేవాలయాలకు వెళ్లె భక్తులకు ఎంతో లాభపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రైవేట్ వహణాల్లో కాకుండా ప్రభుత్వ బస్సుల్లో వెళ్లి సురక్షితంగా ప్రయాణం చేయాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం శేఖర్, ఎర్ర రవి, అరవిందు, పడగల రాజుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## హాకీంపేట్‌లో నేడు ఫుడ్ ఫెస్టివల్

● 100 రోజుల ప్రణాళికలో భాగంగా కార్యక్రమం

● కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూలై 25):** తూముకుంట పురపాలక సంఘం పరిధిలోని హాకీంపేట్ బస్సు డిపో వద్ద నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మున్సిపాలిటీ మరియు మెప్మా సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారం ప్రాధాన్యాన్ని చాటేందుకు, ప్రజల్లో ఫుడ్ హెబిట్స్‌పై అవగాహన కల్పించేందుకు ఈ ఫెస్టివల్ ఏర్పాటు చేసినట్టు వివరించారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

సుతారిగూడలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు

## పేదల కలలకూ పునాది

మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ నేతృత్వంలో కార్యక్రమం



**మేడ్చల్, మేజర్ న్యూస్, (జూలై 25):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం ఘనంగా ముగ్గులు వేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు నర్సం నాగమణి, హరిబాబులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రారంభంగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ యాదవ్, “ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ” అని పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు పేదల కోసం ఇళ్లు నిర్మిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఆయన ప్రశంసించారు.తర్వాత ఆయన నిర్మాణానికి సిద్ధమైన స్థలాలను పరిశీలించి, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకాలను అందించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కమలాకర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ చింతల భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు చింతల ఆనంద్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు చింతల లావణ్య హరిబాబు, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ భోజనంపై అధికారుల తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా మేనేజర్ సుగుణ బాయి



**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 25):** పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి శుక్రవారం శామిరపేట్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర స్కూల్ అండ్ జూనియర్ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందజేస్తున్న భోజనం నాణ్యత, వండే విధానం, ఆహార పదార్థాల నిల్వ, వంటశాలలో పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన బలవర్థక ఆహారం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా మేనేజర్ సుగుణ భాయి తెలిపారు. పౌరసరఫరాల శాఖ నిరంతరం తనిఖీల ద్వారా హాస్టల్ భోజన నాణ్యతను పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 25) రాబోవుస్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి పేర్కొన్నారు.శుక్రవారం బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రం రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని భవాని గార్డెన్ లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తల్లోజు ఆచారి హాజరై మాట్లాడుతూ జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులు అన్ని స్థానాలలో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి తో పాటు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నర్సింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, నాయకులు శ్రీశైలం యాదవ్, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, జిల్లా బిసి మోర్చా నాయకుడు విష్ణు చారి, మేడిగడ్డ మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, మాజీ ఎంపీటీసీ సింగంపల్లి శ్రీను, జిల్లా కౌన్సిల్ మెంబర్ సింగం శీను, భగవాన్ రెడ్డి, జంతుక జనయ్య, లండము చంద్రయ్య, శ్రీనివాసు, లక్ష్మణ్ రావు, ముక్తాల వెంకటయ్య, సక్రు నాయక్, నందు రాథోడ్, జయరాం, నరేందర్ రాథోడ్, ప్రవీణ్ రెడ్డి, సాయి బాబా, అశోక్ యాదవ్, వడ్డే రాజు, చెక్కల సాయి, నేనావత్ మణిపాల్, తావుర్య, శ్రీను, జయరాం, నేనా వత్ రమేష్, నందు రాథోడ్, వరీ కుప్పల శ్రీను, పకిర నాయక్, శివరాం, గోపాల్, మహేష్, కొమురయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మీర్ పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా కసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 25):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు కసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువారం పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... కార్పొరేషన్ లో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నా మీద నమ్మకంతో నాకు ఈ పదవికి ఎంపిక చేసిన నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, నాయకులు బొక్క నర్సింహారెడ్డి, కోలన్ శంకర్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, ముకేష్ ముదిరాజ్ లకు మనస్ఫూర్తిగా కె. వెంకటేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### రైతుల అవసరాలకు తగిన విధంగా ప్రభుత్వ యూరియా సరఫరా : ఏడిఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 25 ) రైతుల అవసరాలకు తగిన విధంగా ప్రభుత్వం యూరియా సరఫరాను చేపట్టనున్నట్లు ఏడిఏ శోభారాణి అన్నారు. ఆమనగల్లు సహాయ వ్యవసాయ సంచాలకుల పరిధిలోని తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల మండలాలలో సుమారు 80 వేల ఎకరాలలో వరి, పత్తి, మొక్కజొన్న, జొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారని శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో రైతులు తమ పొలాలకు ఎరువులు వేయడం జరుగుతుందని. ఈ తరుణంలో రైతులు యూరియా బస్తాలకు బదులుగా, నానో యూరియాను పంట పొలాలకు వాడు కోవాల్సిందిగా ఆమె సూచించారు. రైతులు యూరియా కొరకు ఆందోళన చెంద వద్దని రైతుల అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తుంది పేర్కొన్నారు. రైతులు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, డీ ఏ పీ లను కొనుగోలు చేయాలని ఆమె కోరారు .అదేవిధంగా ఫెర్టిలైజర్ గోదాంలను తనిఖీ చేసి యూరియాను పరిశీలించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి

- కమ్యూనిటీ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆసుపత్రి అధికారులకు ఆదేశించారు







శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 25) : శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శంషాబాద్ లోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా? లేదా ? అని అక్కడి సంబంధిత మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. సి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్లు వస్తుంటారని డాక్టర్ ను ప్రశ్నించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండ వారం రోజుల్లో చర్యలు తీసుకొని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్లో డయాలసిస్ పేషంట్లకు అవసరమైన నీరు అందించుటకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి మెడికల్ ఆఫీసర్ తీసుకొని వచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వైద్యం, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రభుత్వ అంచనాలకు తగిన విధంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సీ వైద్యాధికారి దుర్గలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం



మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 25): మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, హార్టీకల్చర్, సెరికల్చర్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మాడ్గుల రైతువేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటి డైరెక్టర్ నీరజగాంధీ, హార్టికల్చర్, సెరికల్చర్ జిల్లా అధికారి సురేష్లు హాజరై ఆయిల్ ఫామ్ సాటు వలన కలిగే ప్రయోజనాలను ఈ పంట సాగుచేసిన, కొత్తగా సాగుచేయాలనుకుంటున్న రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కొరకు ప్రభుత్వము చాలా రకాల రాయితీలు ఇస్తుందని తెలిపారు.రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హార్టికల్చర్, వ్యవసాయశాఖల ద్వారా చేపడుతున్న ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక పంట తద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. ఒకసారి ఆయిల్ పామ్ పంట వేసుకుంటే 30 సంవత్సరాల వరకు రైతుకు నికర ఆదాయం వస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాల్యూ ఆయిల్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్రావు, ఏరియా మేనేజర్ ప్రమోద్, మండలంలోని వివిధ వ్యవసాయ క్లస్టర్ల ఏఇఓలు రాజేష్ నాయక్, భార్గవి, ప్రియాంక, ప్రసన్న, నవ్య, ఆయిల్ ఫామ్ పంటకు సంబం ,దించిన ఏఈఓలు బాల్రాజ్, విష్ణు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి డోకూరి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్న్యూస్ (జులై 25) :మండల పరిదిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన రాసులపల్లి పెంటయ్య శక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. పెంటయ్య మృతి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వార తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభార్రెడ్డి బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా స్థానిక నాయకుల ద్వార 3వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, సాయికిరణ్, శ్రీశైలం, వెంకటేష్, మహేష్, బాలస్వామి, రాములయ్య, లింగమయ్య, బాలయ్య, బాలకృష్ణ, వెంకటేష్, జంగయ్య, పాల్గోన్నారు.

## కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కేఎల్ఆర్





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 25):కాలనీవాసుల సమస్యలు తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని కుర్మల్ గూడ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీవాసులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోద్రమోని మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను తుక్కుగూడలో కలిసి పలు కాలనీలలో నున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తితో వినతి. పార్కు మంచినీటి కొరత, స్మశాన వాటిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీ వాసులు తెలిపారు. వెంటనేస్పందించిన మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. సమస్యలు లేని కాలనీలుగా ఆయా కాలనీలను తీర్చిదిద్దాలని బోనాల సందర్భంగా విద్యుత్తు వాటర్ డ్రైనేజీ రోడ్ల సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని, లక్ష్మారెడ్డి సూచించారు. అమ్మవారి బోనాలకు రావాలని కుర్మల్ గూడ ప్రజలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీ సీసీ ప్రధాన కార్యదర్శి దేప భాస్కర్ రెడ్డి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం సంఘటితం కావాలి...

**● తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన శత్రువు ● బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి**



బషీరాబాద్ మేజర్ న్యూస్ జూలై 25): బషీరాబాద్ స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సొంతం చేసుకుని తన సత్తా చాటుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బషీరాబాద్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి(రాజు) ఆధ్వర్యంలో జరిగిన మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేన ని ఆయన దిమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులు వస్తే ప్రజలే వారిని నిలదీసి తగిన బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలంతా సంఘటితం చేలనిపిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునీందర్ రెడ్డి, రంగారెడ్డి, అనంతయ్య, రవీందర్ సింగ్, పాండురంగారెడ్డి, శివరాం నాయక్, జయమ్మ, మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాగేంద్రయ్య, రజాక్ కృష్ణ, సునీల్ ప్రసాద్ మండల యూత్ ప్రెసిడెంట్ తాహెర్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైస్, దాల్ మిల్లులు నిర్మించుకునే వారికి సబ్సిడీ ఋణాలు అందిస్తాం..



**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

బషీరాబాద్, మేజర్ న్యూస్ (జూలై 25): రైస్ , దాల్ మిల్లులు నిర్మించుకునే వారికి సబ్సిడీ రుణాలు అందజేస్తామని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. బషీరాబాద్ మండలం నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం, రైస్ మిల్లు ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్యయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాండూరు నియోజకవర్గంలో యాలాల్ మండలంలో లక్ష్మీనారాయణ పూర్, పెద్దేముల్‌లో మంబాపూర్, బషీరాబాద్‌లో కాశీంపూర్‌లో మరో మూడు సొసైటీలు మంజూరయ్యా అని తెలిపారు. తను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ గా ఉన్నప్పుడు రైతులు, సొసైటీ బాగుండాలని ఆనాటి నాబార్డ్ చైర్మన్ చింతల గోవింద రాజుని హైదరాబాద్ కి తీసుకువచ్చి సొసైటీకి ఆదాయం ఉండాలని చెప్పి ప్రతి సొసైటీకి గోదాం, రైస్ మిల్లు నిర్మించాలని చెప్తే, వారు అంగీకరించారన్నారు. సొసైటీలపై నమ్మకం ఉండాలని, రైతులు తీసుకున్న ప్రతి రూపాయిని కంప్యూటర్ లో పొందుపరిచామని, అధికారులు మంచిగా రికవరీ చేసి సొసైటీలను బాగుచేయాలని సూచన చేశారు. సొసైటీల ద్వారా వ్యాపారాలు చేసే వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నాం. ఉద్యోగులకు భద్రత కల్పించి, 42 G.O ద్వారా చాలా మంది ఉద్యోగులనూ రేగులరైజ్ చేశాం. రైతులకు గోదాములు స్టోరేజ్ కి ఉపయోగపడుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు, వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వైస్ చైర్మన్ చందర్ నాయక్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# కేలో ఇండియా సైక్లింగ్ సెంటర్‌లో అభివృద్ధి పరంపర

**● 46 మంది శిక్షణలో.. 16 మంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ విజేతలు ● క్రీడాకారులకు కిట్‌లు అందజేసిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 25):**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని నేరేడ్మెట్ సమతా నగర్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ కేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ క్రీడా అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తోంది. ఫిబ్రవరి 2024న ప్రారంభమైన ఈ కేంద్రంలో ప్రస్తుతం 46 మంది యువ క్రీడాకారులు సైక్లింగ్ శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ కేంద్రంలో భాగంగా 16 మంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పోటీల్లో పాల్గొని బంగారు, రజత, కంచు పతకాలు సాధించి జిల్లా కీర్తిని నిలబెట్టారు. శుక్రవారం ఉదయం ఈ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త క్రీడాకారులకు సైక్లింగ్ ట్రాక్ సూట్లు, జెర్సీలు, సైక్లింగ్ షూస్ అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ,..“సైక్లింగ్ లాంటి శారీరక దృఢతను పెంపొందించే క్రీడలపై యువత ఆసక్తి చూపాలి. జిల్లాలోని క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేందుకు అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారు. కేలో ఇండియా కేంద్రం స్పోర్ట్స్ కల్చర్‌ను బలోపేతం చేస్తోంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జీ.వీ గోపాల్ రావు, సైక్లింగ్ కోచ్ ఎ.క్రిష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



16 మంది మెడల్స్ సాధించిన విజేతలకు... రాధిక గుప్త చేతుల మీదుగా కిట్ల పంపిణీ



## కట్ట మైసమ్మను దర్శించుకున్న రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు

**స్వాగతం పలికిన చాట్లపల్లి నర్సింగరావు, మున్నూరు కాపు నాయకులు**




పుట్టం పురుషోత్తమును గజమాలతో సన్మానిస్తున్న మున్నూరు కాపు నాయకులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 25):**
చలో వేములవాడ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు శుక్రవారం శామీర్ పేట కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతకు ముందుకు శామీర్ పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పుట్టం పురుషోత్తము రావు కు ఘన స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ...... రాష్ట్రంలోని మున్నూరు కాపులందరినీ సంఘటితం చేయడానికి, తాను ఎల్లవేళల కృషి చేస్తానని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, తోట లక్ష్మణ్, కార్తీక్, సుధాకర్, రమేష్, చంద్రశేఖర్, మధు, క్యాతం రవి, వాసలమర్రి నరసింహారావు, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



కట్ట మైసమ్మను దర్శించుకున్న పురుషోత్తం రావు

## వర్షాకాల వ్యాధుల నివారణకు ముందస్తు పరీక్షలు కీలకం

**● కమిషనర్ చంద్ర ప్రకాశ్ రెడ్డి ● మేడ్చల్‌లో మహిళా సంఘ సభ్యులు, మున్సిపల్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం ● మెప్మా, మున్సిపాలిటీ సంయుక్తంగా నిర్వహణ**



**మేడ్చల్ మేజర్ న్యూస్, (జూలై 25):**తెలంగాణ రైసింగ్ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ మరియు మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు ఈ శిబిరంలో పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, ఫుల్ బాడీ చెకప్‌తో పాటు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్, కళ్ల పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ,.. వర్షాకాలంలో వ్యాప్తించే సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం అని తెలిపారు. మహిళలు అన్ని రకాల పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచందర్, మెప్మా కోఆర్డినేటర్ నరేష్, యూపీహెచ్‌సీ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.